జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 31 అక్టోబర్ 2026 | పేజీలు : 8

బోదులబండ లో... పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

5

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...

రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు 40 వేల కోట్ల రూపాయల ఖర్చు..

రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పట్టాల పంపిణీ చేసిన మంత్రి..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:

రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలోని పీవిఆర్ గార్డెన్స్ లో ఏదులాపురం మునిసిపాలిటీ లోని 176 మంది లబ్ధిదారులకు రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి - మిగతా4లో

క్రీడలతోనే మానసిక ఉల్లాసం
మంత్రి పొంగులేటి

కబడ్డీ ఆడి అలరించిన మంత్రి పొంగులేటి సతీమణి మాధురి

ప్రథమ బహుమతి నల్గొండ టీం.. ద్వితీయ బహుమతి రంగారెడ్డి

10

వరి సాగుకు స్వస్తి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు!

ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు.. రైతులకు వ్యవసాయ శాఖ సూచన

తిరుమలాయపాలెం, ప్రజా జ్యోతి అక్టోబర్ 30 :

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రబీ సీజన్‌లో వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని వ్యవసాయ శాఖ సూచించింది. తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం - మిగతా2లో

అర్నబ్ తుఫాను బాధిత ప్రాంతాలకు విద్యుత్ సహాయక బృందాలు

ఆంధ్రప్రదేశ్‌కు ఖమ్మం సర్కిల్ విద్యుత్ సిబ్బంది సేవలు

విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ప్రత్యేక బృందాల ఏర్పాటు

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి అర్నబ్ తుఫాను ప్రభావంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్పీడీసీఎల్) ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు,ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ఐఏఎస్ మార్గదర్శకత్వంలో,టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పర్యవేక్షణలో విద్యుత్ సహాయక బృందాలను రంగంలోకి దించింది. ఈ కార్యక్రమంలో భాగంగా టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని వివిధ సర్కిళ్ల నుంచి ప్రత్యేక విద్యుత్ సహాయక బృందాలను ఏర్పాటు చేసి, అవసరమైన సిబ్బంది, వాహనాలు, విద్యుత్ మరమ్మతు సామగ్రితో ఆంధ్రప్రదేశ్‌కు పంపిస్తున్నారు. ఇందులో భాగంగా ఖమ్మం సర్కిల్ నుంచి కూడా 42 బృందాల్లో 399 మంది సిబ్బందిని విద్యుత్ పునరుద్ధరణ పనుల నిమిత్తం పంపించడం జరిగింది. అదేవిధంగా, ఖమ్మం జిల్లా నుంచి పలువురు విద్యుత్ కాంట్రాక్టర్లు తమ సిబ్బంది,అవసరమైన యంత్ర పరికరాలు,వాహనాలతో పెద్ద సంఖ్యలో తుఫాను ప్రభావిత ప్రాంతాలకు తరలివెళ్లారు. తుఫాను కారణంగా తెగిపడిన విద్యుత్ లైన్లు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించి,ఆయా ప్రాంతాల ప్రజలకు సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను అందించాలనే లక్ష్యంతో బృందాలు పనిచేయనున్నాయి. ఈ పనుల్లో కాంట్రాక్టర్లు, వారి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ పునరుద్ధరణ పనులను పర్యవేక్షించేందుకు కొంతమంది ఇంజినీరింగ్ అధికారులను కూడా పంపించడం జరిగింది. ఈ పనులన్నింటినీ నిరంతరం సమన్వయం చేసేందుకు ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతోంది. ఈ బృందాలు తుఫాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేపడుతూ,విద్యుత్ సరఫరాను సాధ్యమైనంత త్వరగా పునరుద్ధరించేందుకు కృషి చేయనున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో పనిచేస్తూ, ప్రభావిత ప్రాంతాల ప్రజలకు విద్యుత్ సరఫరాను అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి మాట్లాడుతూ, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించడం విద్యుత్ శాఖ సిబ్బంది బాధ్యత అని, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు ఖమ్మం సర్కిల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు అంకితభావంతో పనిచేస్తారని తెలిపారు.

నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శం మగ్బుల్

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) అక్టోబర్: 30: క్రమశిక్షణ, అంకితభావం, సమయపాలన పాటించి తను పనిచేసిన పాఠశాలల్లో విద్యాభివృద్ధికి కృషి చేసిన మగ్బుల్ నేటి తరం ఉపాధ్యాయులకు ఆదర్శమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్టిపిపిఏటి) జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం నాడు జగ్యాతండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ మగ్బుల్ ఉద్యోగ విరమణ సన్మానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భముగా ఎస్టిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నుండి బకాయిలు రాక పెన్షనర్లు సతమత మౌతున్నారని, ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్ల బకాయిలు ఏక మొత్తంగా చెల్లించాలని, పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరించాలని పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈసందర్భముగా ఉద్యోగ విరమణ చేస్తున్న సయ్యద్ మగ్బుల్ దంపతులను ఎస్టిపిపిఏటి జిల్లా శాఖ పక్షాన సత్కరించి, మొమెంటో అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్టిపిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, జిల్లా సహ అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు, ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి కనపర్తి నాగప్రసాద్, జిల్లా నాయకులు చెరుకూరి వెంకటేశ్వర్లు, వాలి సురేష్ బాబు, మేకల కృష్ణయ్య, దొడ్డా వరప్రసాదరావు, కుమారస్వామి, నాగభూషణం, గోపాలరావు, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

పోలీసులకు ప్రజాప్రతినిధులు సహకరించాలి: సీఐ పంజాల సర్వయ్య

కల్లూరు, అక్టోబర్ 30 : ప్రజా జ్యోతి కల్లూరు పట్టణంతో పాటు మండలంలోని 23 గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సత్తుపల్లి రూరల్ సీఐ పంజాల సర్వే ఎస్సై నాగరాజు తో కలిసి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, 23 గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణం గ్రామాల్లో శాంతి భద్రతల పరిస్థితులపై చర్చించి నేరాల నియంత్రణ అసాంఘిక కార్యకలాపాల కట్టడికి సీసీ కెమెరాలతో నిఘా ఎంతో ఉపయోగపడతాయని ప్రతి వార్డు గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకోవాలని నిరంతర పర్యవేక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్, 20 వార్డుల కౌన్సిలర్లు, 23 గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఓట్ బచావో- దేశ్ బచావో నిరసన ర్యాలీ కి బస్సును ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి నవంబర్ 01 వ తేదీన ఓట్ బచావ్ దేశ్ బచావ్ నిరసన ర్యాలీ కి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఢిల్లీ బయలు దేరిన బస్ కు జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,తుమ్మల యుగంధర్,ఖమ్మం అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, సాధు రమేష్ రెడ్డి తదితర నాయకుల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఢిల్లీ లో 01 వ తేదీన ఓట్ బచావో -దేశ్ బచావో నిరసన ర్యాలీ కి బస్సు లో బయలు దేరిన బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సభ్యులుఈ కార్యక్రమంలో బ్లాక్,మండల ,పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు ,కిలారు అనిల్,బలుసు లక్ష్మీ,మూడుముంతల గంగరాజు యాదవ్,ఆసిఫ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చాపల పెంపకంలో మత్స్యకారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

ఆంధ్రప్రదేశ్ మత్స్య పరిశోధన విశ్వవిద్యాలయం సైంటిస్ట్ డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి

పాలేరు ఆర్.సీ అక్టోబర్30 ప్రజా జ్యోతి మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ మత్స్య రైతులకు మరియు మత్స్య కారులకు జరుగుతున్న దేశవాళీ తెల్ల చేపల పెంపకం" అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 2వ రోజు విజయవంతంగా ముగిసింది. మత్స్యకారుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాడాక్టర్ జి.విద్యాసాగర్ రెడ్డి సీనియర్ సైంటిస్ట్, ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం మాట్లాడుతూ చేపల పట్టుబడి చేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు మార్కెటింగ్ గురించి తెలంగాణ మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు.అదేవిధంగా మత్స్య రైతులకు నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్ ఫామ్ గురించి కూడా సంక్షిప్తంగా వివరించారు. పి. శాంతన్న మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ చేపల మేత తయారీ మరియు మేత యాజమాన్య పద్ధతుల గురించి మత్స్య రైతులకు మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు.ఎం. కార్తీక్, మత్స్య శాస్త్ర నిపుణులు మాట్లాడుతూ రైతులకు చేపల పెంపకంలో చేపట్టవలసిన నీటి నాణ్యత యాజమాన్యం గురించి మరియు నర్సరీ చెరువుల యాజమాన్యం గురించి తెలంగాణ మత్స్యకారులకు మరియు మత్స్య రైతులకు క్లుప్తంగా వివరించారు.అదేవిధంగా మత్స్య రైతులు ఖమ్మం జిల్లాలోని చేగోమ్మలో క్షేత్రస్థాయిలో ఉన్న బయో ఫ్లాక్ యూనిట్ ను, శ్రీ లక్ష్మీ ప్రియ సమీకృత వ్యవసాయ క్షేత్రం సిరిపురం రాణి సమీకృత కోళ్ల మరియు చేపల పెంపకం జుజ్జులరావుపేట మొదలగు క్షేత్రాలను ను మన తెలంగాణ మత్స్య రైతులు క్షేత్రస్థాయిలో సందర్శించి వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల మత్స్యకారులు కొమరం భీం ఆసిఫాబాద్, నల్లగొండ సూర్యాపేట ఆదిలాబాద్ ఖమ్మం, మత్స్యకారులు సుమారు 25 మంది శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో గేదె మృతి.

కారేపల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి : సింగరేణి మండలం తొడితలగూడెం గ్రామంలో శుక్రవారం రైతు జక్కుల సర్వేశ్వరరావు గేదె కరెంటు వైరు కాళ్లకు,మెడకు చుట్టుకుని షాక్ తో చనిపోవడం జరిగింది. రైతు తన ఇంట్లో షెడ్ లో పాడి గేదెను కట్టేసి వ్యవసాయ పని నిమిత్తం వెళ్లారు. షెడ్డులోని మీటర్ కు కరెంటు స్తంభం నుంచి వచ్చే కలెక్షన్ వైరుకు సపోర్ట్ గా మధ్యలో కర్ర పెట్టారు, ఆ కర్ర భూమి లెవల్లో చెదలు పట్టి గేదె తగలగానే కింద పడిపోవడంతో విద్యుత్ షాక్ తో పాడి గేదే మృతి చెందినది. దాని విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని రైతు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కరెంటు సిబ్బంది, వెటర్నరీ డాక్టర్ వచ్చి పరిశీలించి వివరాలు నమోదు చేసుకొని వెళ్లారు. స్థానిక నాయకులు పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ కుమార్, పెరుగు రామకృష్ణ తదితరులు పరామర్శించి రైతును ఓదార్చారు.

ఎర్రగడ్డ తండాలో నూతన గృహప్రవేశ వేడుకకు హాజరైన సర్పంచ్ జర్పుల అనసూర్య శ్రీనివాస్ నాయక్

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి కూసుమంచి మండలం ఎర్రగడ్డ తండా గ్రామంలో గుగులోతు శారద నిర్మించుకున్న నూతన గృహప్రవేశ వేడుకకు గ్రామ సర్పంచ్ జర్పుల అనసూర్య శ్రీనివాస్ నాయక్ హాజరయ్యారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వేడుకలో పాల్గొన్న ఆయన, గుగులోతు శారద కుటుంబానికి నూతన వస్త్రాలను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ఆశీర్వాదాలు అందజేశారు. ఆత్మీయంగా జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు ఆర్.సీ అక్టోబర్30 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం గ్రామానికి చెందిన నాగిరెడ్డి నారాయణరెడ్డి -- లింగమ్మ దంపతుల కుమారుడు సైదిరెడ్డి, భవాని కీర్తి వివాహ వేడుక నాయకన్ గూడెం గ్రామంలోని పి.వి కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకట్ రెడ్డి, సీ.డీ.సీ చైర్మన్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, లింగారెడ్డి, భారీ వీరభద్రం, మారోజు భీష్మాచారి, జర్పుల శ్రీను నాయక్, కొర్ర రమేష్, కంచర్ల సుధీర్ రెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, సర్పంచులు కంచరకుంట్ల సైదమ్మ, వడిత్య వెంకటేష్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ సత్యం, జాంగీర్ షరీఫ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికీ పట్టభద్రుల ఓటరునమోదు కార్యక్రమం

పాలేరు ఆర్.సీ అక్టోబర్30 ప్రజా జ్యోతి కూసుమంచి మండల కేంద్రంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియ నిరాటంకంగా బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్రెడ్డిఆధ్వర్యంలోకొనసాగుతుంది.నవంబర్ 2023 కు ముందు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన అభ్యర్థులు ప్రతి ఒక్కరూ కొత్తగా ఓటరు నమోదు చేసుకోవలసి ఉంటుంది అని, కావున అందరూ కూడా ఇంకా ఓటరు నమోదు చేసుకొని గ్రాడ్యుయేట్ అభ్యర్థులు నవంబర్ ఆరవ తేదీ వరకు ఓటరుగా నమోదు చేసుకొనే అవకాశం ఉన్నది. కావున ప్రతి ఒక్కరూ తమను సంప్రదించవచ్చు అని అదేవిధంగా 9182314900 నంబర్ కు కావల్సిన డాక్యుమెంట్స్ పంపిస్తే మేము ఆన్లైన్ లో నమోదు చేస్తాము. ఇంటింటికీ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమ లో స్థానిక వార్డు సభ్యురాలు మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, కొత్త శ్రీనివాస్ రెడ్డి యువమోర్చా జిల్లా నాయకులు మంద చంద్రశేఖర్ గౌడ్, అడపా మధు తదితరులు పాల్గొన్నారు.

దర్శకుడు డిప్యూటీ సీఎం భట్టి పాత్రదారుడు ఖమ్మం సిపి సునీల్ దత్

కథని పండించలేక దొరికిపోయిన దర్శక, పాత్రధారులు

ఖమ్మం సిపి సునీల్ దత్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

సామినేని' నిజమైన హంతకులను అరెస్టు చేసే వరకు పోరాటం

సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

బోనకల్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): సిపిఎం రాష్ట్ర నాయకులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ అమరజీవి సామినేని రామారావు హత్యలో నిందితుల అరెస్టుపై గురువారం ఖమ్మం సిపి కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దర్శకత్వంలో ఖమ్మం సీపీ సునీల్ దత్ విలేకరుల సమావేశం పెట్టి కట్టు కథ అల్లి చివరకు ఆ కట్టు కథ నిజం కాదని తేలిపోయిందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వైఖరిని నిరసిస్తూ బోనకల్ మండల కేంద్రంలో స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ... సామినేని రామారావు ను హత్య చేసిన నిజమైన హంతకులను పట్టుకోకుండా కేవలం రాజకీయ కక్షతో తెల్లారుపల్లి గ్రామానికి చెందిన కొంతమందిని పట్టుకొచ్చి రిమాండ్ చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. సామినేని రామారావు సతీమణి ఫిర్యాదులో పేర్కొన్న నిందితులను వదిలేసి సునీల్ దత్ కట్టుకథలు అల్లి, కేసును నీరు గారిచే ప్రయత్నం చేశారని విమర్శించారు. న్యాయాన్ని చట్టాన్ని కాపాడవలసిన ఐపీఎస్ అధికారిగా ఉన్న సునీల్ దత్ చట్టాన్ని న్యాయాన్ని ఖూనీ చేశారని వెంటనే సునీల్ దత్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం మూడు గంటల వరకు ప్రగతి భవనలోనే డిప్యూటీ సీఎం నివాసంలో సునీల్ దత్ ఎందుకు ఉన్నారని, ఆ తర్వాత ఖమ్మం వచ్చి విలేకరుల సమావేశం పెట్టి సామినేని హంతకులను పట్టుకున్నామని సునీల్ దత్ చెప్పటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఖమ్మం సిపిగా సునీల్ దత్ లాంటి అధికారి ఉంటే న్యాయం జరగదని వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు ని హత్య చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి సునీల్ దత్ అనేక పిట్టకథలు కట్టు కథలు అల్లి అబాసపాలయ్యారు అన్నారు. డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలోనే సునీల్ దత్ ప్రెస్ మీట్ డ్రామా నడిచింది అన్నారు. సామినేని రామారావు హత్య కేసులో నిజమైన నిందితులను అరెస్టు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేవలం సామినేని రామారావు ప్రథమ వర్ధంతి సభ రెండు రోజులు ఉందనగా డిప్యూటీ సీఎం దర్శకత్వంలో సునీల్ దత్ ఈ డ్రామాకు తెర లేపారని ఈ డ్రామాలను సిపిఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ మంద కరుణ ,నాయకులు కారంగుల చంద్రయ్య ,పసుపులేటి నరేష్, తమ్మారపు లక్ష్మణరావు, దొప్ప కొరివి వీరభద్రం, బండి శ్రీనివాసరావు, బోయినపల్లి పున్నయ్య, బొప్పాల రమేష్, గుగులోత్ నరేష్, దొండపాటి సత్యనారాయణ, బోయినపల్లి వీరబాబు, నల్లమోతు నాగేశ్వరరావు బండి శ్రీనివాసరావు ముంగి వెంకన్న నిమ్మ తోట వెంకటేశ్వర్లు మెట్టెల కృష్ణ పెద్దపోలు రామారావు, బిల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు...

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదవారి ఒక స్లాబ్ ఇళ్లలో ఉండాలనే కల, ఆశ ఏదైతే ఉందో అది నెరవేర్చాలనే తపనతో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు ఇవ్వడం జరిగిందని, హైదరాబాద్ క్యూర్ ప్రాంతంలో మరో లక్ష ఇళ్లు, ఇవన్నీ కలిపి ఈ రెండు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇళ్లు 40 వేల కోట్ల రూపాయలతో కట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం వంద శాతం పేదోళ్ల మనసును దోచిన, మెచ్చినదని, అర్హులైన ప్రతి పేదవాడికి కులం, మతం, పార్టీ అని చూడకుండా, పూర్తిగా పేదల సంక్షేమమే ధ్యేయంగా అమలు చేయబడుతోందని మంత్రి స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు లో మియాపూర్ కు సంబంధించి 560 ఎకరాల భూమి వివాదంలో ప్రయివేటు వ్యక్తులకు అప్పటి ప్రభుత్వం కట్టబెట్టాలని చూస్తే, అప్పుటి పార్లమెంట్ సభ్యుడిగా, ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి సుప్రీంకోర్టులో న్యాయమైన వాదనలు పెట్టి ఆ కేసు గెలిచామని తెలిపారు. ప్రతి ఆడబిడ్డకు రూ. 5 లక్షల చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని తెలిపారు. ప్రతిపక్షాలు ఎన్ని గావు కేకలు పెట్టినా, ఎన్ని పొర్లు దండాలు పెట్టినా, ఎన్ని క్షుద్ర పూజలు చేసినా ప్రజా ప్రభుత్వం మళ్లీ ప్రజల దీవెనలతో అధికారంలోకి వస్తుందని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, ఏదులాపురం మునిసిపాలిటీ కి మొదటి విడతలో దాదాపు 467 ఇళ్లు మంజూరు కాగా, ఇందులో దాదాపు 400 వరకు ఇళ్లు నిర్మాణం పూర్తై లబ్దదారులకు అందుబాటులోకి వచ్చాయన్నారు. మరో 45 ఇళ్లు మాత్రమే వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని, కొన్ని నెలల క్రితం శాంక్షన్ వచ్చిన 18 మంది లబ్ధదారులకు కూడా వేగంగా ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని తెలిపారు. లబ్ధదారులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఇండ్ల నిర్మాణం స్టేజి పూర్తి కాగానే ఫోటోలు తీసుకుని, కేవలం వారం పది రోజుల్లోనే బిల్లులు చెల్లించడం వల్ల లబ్దదారులు ఎంతో త్వరగా ఇళ్లను నిర్మించుకోగలిగారన్నారు. మొదటి విడత విజయవంతమైన నేపథ్యంలో, ఇప్పుడు రెండో విడత కింద 176 ఇళ్లను లబ్ధదారులకు అందజేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ రెండో విడత ఇళ్ల నిర్మాణాలను కూడా అతి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస రెడ్డి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకట్ రెడ్డి

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలోని పట్టభద్రులందరు తప్పకుండా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండలం అధ్యక్షుడు బజ్జూరి వెంకట్ రెడ్డి కోరారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో ఓటు హక్కు నమోదు పట్ల పట్టభద్రులకు అవగాహణ కల్పించారు. ఓటు హక్కు నమోదు చేసుకొని వారి వివరాలు సేకరించి అక్కడే ఓటు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి మండలం లో ఐదు ఓటర్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని, వాటికి ఇంచార్జ్ లను నియమించడం జరిగిందన్నారు. వారు ప్రతి గ్రామంలో తిరిగి ఓటు హక్కు నమోదు చేస్తారని, మండల పరిధిలోని పట్టబద్రులు తమ ఓటు హక్కు కొరకు నవంబర్ 6 తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, సర్పంచ్ కొండా కృష్ణవేణిమహిపాల్, ఓటర్ నమోదు ఇంచార్జ్ పెండ్ర అంజయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు తదితరులు హాజరైయ్యారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన పరస పట్టాభి దంపతులు.

కారేపల్లి, అక్టోబర్ 30, ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయ పల్లి గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాష్ శర్మ - నాగ రాజేశ్వరి దంపతుల కుమారుడు శంకర్ శర్మ వివాహము శుక్రవారం వెంకట సాయి సీతాలక్ష్మి శరణ్యతో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహానికి ఉసిరికాయ పల్లి శ్రీ కోట మైసమ్మ ఆలయ ధర్మకర్త, ట్రస్ట్ చైర్మన్ సర్పాపట్టాభిరామారావు- విజయలక్ష్మి దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె. వెంకటయ్య, సిబ్బంది పరస సాయి, పగడాల మోహన్ కృష్ణ,తోటకూరి వెంకటేశ్వర్లు, పరస సనత్ కుమార్ -శ్రీదేవిదంపతులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం..

ఇప్పటికే రూ.100 కోట్లతో పలు అభివృద్ధి పనులు
ఇంకా మౌలిక సదుపాయాలకు మరో రూ.100 కోట్లను కేటాయించేందుకు కృషి
రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
సింగరేణి కాలనీలో సిసి రోడ్లు, కోట నారాయణపురంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన..

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికతో కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం ఈ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు సింగరేణి కాలనీలో రూ. 4.96 కోట్లతో అంతర్గత సిసి రోడ్లు, 8వ వార్డు లోని కోట నారాయణపురం నుంచి కోదాడ రోడ్డును కలుపుతూ నిర్మించే ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర.టిఎస్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనితతో కలిసి మాట్లాడుతూ.. ఏదులాపురం మున్సిపాలిటీలో ఇప్పటి వరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 100 కోట్లకు పైగా కేటాయించామని, ఇంకా మౌలిక సదుపాయాల కోసం రూ.100 కోట్లను కేటాయించేందుకు కృషి చేస్తానని అన్నారు. అర్హులైన పేదల కోసం నాలుగో విడత కూడా ఇందిరమ్మ ఇళ్లిస్తాం పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఒక్కో ఇంటికి రూ. 5లక్షలు కేటాయిస్తున్నామని, ఇప్పటి వరకు రాష్ట్రంలో 8 లక్షల ఇందిరమ్మ ఇళ్లకు రూ. 40 వేల కోట్లను కేటాయించామని అన్నారు. హైదరాబాద్ లోని పేదల కోసం వారు పనిచేస్తున్న ప్రాంతంలోనే లక్ష ఇళ్లను కేటాయిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ఇంకా అర్హులైన పేదలు ఉంటే.. మూడు, నాలుగో విడతల్లో సైతం ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తామని అభయమిచ్చారు. ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఇతర సంక్షేమ పథకాల్లో రాజకీయాలకతీతంగా అర్హులకు ప్రాధాన్యమిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో..: ఏదులాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ ప్రెసిడెంట్ బానోత్ కిషోర్ నాయక్, పలువురు కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, నాయకులు పాల్గొన్నారు.

సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ఆపదలో ఉన్న జర్నలిస్టుకు భరోసా
సమాజ హితమే లక్ష్యంగా పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు
వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్,
టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు

ఖమ్మం ప్రతినిధి: (ప్రజా జ్యోతి) అక్టోబర్ 30 : సమాజంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్న ప్రస్తుత తరుణంలో, తోటి మనుషుల కష్టాలను గుర్తించి ఆపదలో ఆదుకోవడం గొప్ప మానవత్వం. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తన విశాల దృక్పథాన్ని చాటుకుంది. అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న జర్నలిస్ట్ శ్రీనివాసరావుకు భరోసానిస్తూ, ఆర్థిక సహాయాన్ని అందించింది. మానవత్వంతో చేసే చిన్న సహాయం కూడా ఒకరి జీవితంలో గొప్ప మార్పును తీసుకురాగలదని పేర్కొన్నారు. శుక్రవారం నాడు స్థానిక కృషి భవన్లో జరిగిన కార్యక్రమంలో, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, టీజీఓ జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు చేతుల మీదుగా జర్నలిస్ట్ శ్రీనివాసరావుకు రూ. 15 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ?ఈ సందర్భంగా కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం నిత్యం శ్రమించే జర్నలిస్టులు అనారోగ్యంతో ఇబ్బందిపడుతున్న సమయంలో ట్రస్ట్ ముందుకు వచ్చి చేయూతనివ్వడం ఎంతో అభినందనీయమన్నారు. కేవలం జర్నలిస్టుల సంక్షేమమే కాకుండా, ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు తోడుగా నిలుస్తూ పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. ?సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడుపుతూ, అకస్మాత్తుగా ఎదురయ్యే ఆర్థిక భారంతో అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేవారికి ఇలాంటి సంస్థలు అండగా నిలవడం గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆపద సమయంలో చేయి అందించే దాతృత్వం కలిగిన హృదయాలను సమాజం ఎప్పుడూ గౌరవిస్తుందని, ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ?ఈ కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఎస్జీపీఏటీ జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ఎస్జీపీఏటీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు, సాక్షి వీరస్వామి ఎస్జీపీఏటీ జిల్లా నాయకులు కనపర్తి వెంకటేశ్వర్లు, గుర్రాల శ్రీనివాసరావు, ఊడుగు వెంకటేశ్వర్లు, కనపర్తి నాగప్రసాద్, ప్రసాదరావు, వీరభద్రరావు, వాలి సురేష్ బాబు, శ్యామసుందర్, హరినాథ్ బాబు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కంపసాటి వీరయ్య పార్థివ దేహానికి ఘన నివాళులు

పాలేరు ఆర్.సీ అక్టోబర్30 ప్రజా జ్యోతి కూసుమంచి మండలంలో రాజుపేట బజార్ గ్రామానికి చెందిన కంపసాటి వీరయ్య మరణించిన విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, పెరిక సింగారం మాజీ ఎంపీటీసీ మోదుగు వీరభద్రం రాజుపేట బజార్ గ్రామానికి చేరుకుని వారి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులు వెంకన్న, గోవిందు, లింగయ్య, కృష్ణలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ శిరీష రవి, ఉప సర్పంచ్ సీతారాములు మౌనిక, రాజుపేట సర్పంచ్ బానోత్ మహేష్, శ్రీనివాసు సారెడ్డి వెంకటరెడ్డి, మరియు గ్రామ నాయకులు కూడ పాల్గొని కంపసటి వీరయ్య మృతదేహానికి నివాళు లర్పించారు.

బోదులబండ లో...పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : మండలం లోని బోదులబండ లో బైరు ధనలక్ష్మి, సింగారెడ్డి పాలెం బైరు సాయికృష్ణ లకు చెందిన రెండు గ్రానైట్ క్వారీల పై పర్యావరణం పై గురువారం ప్రజాభిప్రాయ సేకరణ ను నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో ప్రజల అభిప్రాయాల నుంచి సేకరించారు. పలు స్వచ్ఛంధ సంస్థలు తమ అభిప్రాయాలను వెలుబుచ్చారు. మొక్కలు నాటాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నీటి కలుషితం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పర్యావరణం కు ఎలాంటి ఇబ్బంది రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా బోదులబండ, కోరట్లగూడెం,, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం గ్రామాలకు చెందిన ' పలువురు వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడారు...గ్రానైట్ పరిధిలోని కిలో మీటర్ల వరకు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కుంటారో వాటి గురించి తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కట్టెకోల నాగార్జున, బోయిన వేణు, బచ్చలకూరి నాగార్జున, జెర్రిపోతుల అంజిని, గుండా శంభయ్య, యడవల్లి నాగరాజు, సాయినవీన్ తదితరులు పాల్గొన్నారు.

దర్శకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క..
పాత్రదారుడు ఖమ్మం సునీల్ దత్

దర్శకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

పాత్రదారుడు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్

కథని పండించలేక దొరికిపోయిన దర్శక, పాత్రధారులు

ఖమ్మం సిపి సునీల్ దత్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

'సామినేని' నిజమైన హంతకులను అరెస్టు చేసే వరకు పోరాటం

డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు

చింతకాని అక్టోబర్ 30 ప్రజాజ్యోతి (ప్రతినిధి) సిపిఎం రాష్ట్ర నాయకులు పాతర్లపాడు మాజీ సర్పంచ్ అమరజీవి సామినేని రామారావు హత్యలో నిందితుల అరెస్టుపై గురువారం ఖమ్మం సిపి కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దర్శకత్వంలో ఖమ్మం సీపీ సునీల్ దత్ విలేకరుల సమావేశం పెట్టి కట్టు కథ అల్లి చివరకు ఆ కట్టు కథ నిజం కాదని తేలిపోయిందని సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సీపీ సునీల్ దత్ వైఖరిని నిరసిస్తూ స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ సామినేని రామారావు ను హత్య చేసిన నిజమైన హంతకులను పట్టుకోకుండా కేవలం రాజకీయ కక్షతో తెల్లారుపల్లి గ్రామానికి చెందిన కొంతమందిని పట్టుకొచ్చి రిమాండ్ చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. సామినేని రామారావు సతీమణి ఫిర్యాదులో పేర్కొన్న నిందితులను వదిలేసి సునీల్ దత్ కట్టుకథలు అల్లి, కేసును నీరు గారిచే ప్రయత్నం చేశారని విమర్శించారు. న్యాయాన్ని చట్టాన్ని కాపాడవలసిన ఐపీఎస్ అధికారిగా ఉన్న సునీల్ దత్ చట్టాన్ని న్యాయాన్ని ఖూనీ చేశారని వెంటనే సునీల్ దత్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం మూడు గంటల వరకు ప్రగతి భవనలోనే డిప్యూటీ సీఎం నివాసంలో సునీల్ దత్ ఎందుకు ఉన్నారని, ఆ తర్వాత ఖమ్మం వచ్చి విలేకరుల సమావేశం పెట్టి సామినేని హంతకులను పట్టుకున్నామని సునీల్ దత్ చెప్పటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఖమ్మం సిపిగా సునీల్ దత్ లాంటి అధికారి ఉంటే న్యాయం జరగదని వెంటనే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సామినేని రామారావు ని హత్య చేసిన కాంగ్రెస్ నాయకులను వదిలేసి సునీల్ దత్ అనేక పిట్టకథలు కట్టు కథలు అల్లి అబాసపాలయ్యారు అన్నారు. డిప్యూటీ సీఎం ఆధ్వర్యంలోనే సునీల్ దత్ ప్రెస్ మీట్ డ్రామా నడిచింది అన్నారు. సామినేని రామారావు హత్య కేసులో నిజమైన నిందితులను అరెస్టు చేసే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. కేవలం సామినేని రామారావు ప్రధమ వర్ధంతి సభ రెండు రోజులు ఉందనగా డిప్యూటీ సీఎం దర్శకత్వంలో సునీల్ దత్ ఈ డ్రామాకు తెర లేపారని ఈ డ్రామాలను సిపిఎం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు మండల కార్యదర్శి కిలారు సురేష్ గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ మంద కరుణ నాయకులు కారంగుల చంద్రయ్య పసుపులేటి నరేష్, తమ్మారపు లక్ష్మణరావు, దొప్ప కొరివి వీరభద్రం, బండి శ్రీనివాసరావు, బోయినపల్లి పున్నయ్య, బొప్పాల రమేష్, గుగులోత్ నరేష్, దొండపాటి సత్యనారాయణ, బోయినపల్లి వీరబాబు, నల్లమోతు నాగేశ్వరరావు బండి శ్రీనివాసరావు ముంగి వెంకన్న నిమ్మ తోట వెంకటేశ్వర్లు మెట్టెల కృష్ణ పెద్దపోలు రామారావు, బిల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

గుడ్ ,బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు తెలియాలి... జడ్జి సుమబాల

నారాయణ పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు

సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి) గుడ్ ,బ్యాడ్ టచ్ గురించి పిల్లలకు తెలియ చెప్పాలని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.ఎస్.ఎన్ సుమ బాల అన్నారు. సత్తుపల్లి మండల లీగల్ కమిటీ చైర్మన్ మారగాని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్ననాటి నుండే రాజ్యాంగం,చట్టాలు గురించి, ఏది మంచి, ఏది చెడు వంటి విషయాలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు తెలియజేయాలని సూచించారు. మైనర్ బాలికలను లైంగికంగా వేధిస్తే, చర్యలు కఠినంగా ఉంటాయని, సమాజంలో మంచి,చెడు తెలుసుకోవాలని మంచి వ్యక్తిగా జీవించాలని, చట్టాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలని, ఫోక్సో యాక్ట్ చట్టం గురించి పూర్తి వివరాలు తెలియజేశారు. సోషల్ మీడియాలో వచ్చే ఫోర్నోగ్రఫీ వీడియోలను చూడకూడదని, షేర్ చేయకూడదని, మంచి గోల్ తో చదువుకొని ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలని, సమాజంలో మంచి చెడు తెలుసుకొని మంచి వైపు పయనించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహించి,ప్రతి సమస్యను తీర్చే విధంగా వాళ్లతోటి మంచిగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని సీనియర్ న్యాయవాదులు విజయకుమార్,మారేశ్వర రావు, రవిచంద్ర ,జూనియర్ న్యాయవాదులు, విద్యార్థులు, కోర్టు సిబ్బంది, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

"ప్రజా జ్యోతి" కథనానికి స్పందన

బాధితుల ఇంటికి విచారణకు వచ్చిన అధికారులు

ఎల్ 1 లో ఇందిరమ్మ ఇళ్ళకు నిజమైన అర్హుడుగా గుర్తించిన అధికారులు

"ప్రజా జ్యోతి" కి ధన్యవాదాలు తెలిపిన బాధితులు

బోనకల్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): వికలాంగుడైన నా బిడ్డను ఆదుకోండి, ఇల్లు సరిగా లేని నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి అనే శీర్షిక గురువారం "ప్రజా జ్యోతి" దినపత్రికలో వచ్చిన కథనం విధితమే. ఆ కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన తండాలో భూక్యా జాను శశికళ దంపతుల ఇంటికి వచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల ఎల్ 1 అధికారిగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య విచారణకు వచ్చారు. ఆయనతోపాటు బోనకల్ పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి కూడా ఉన్నారు. భూక్యా జాను శశికళ దంపతులతో మాట్లాడి వివరాలు తీసుకొని ఎల్ 1 ఎంక్వయిరీ లో వారు నివాసం ఉంటున్న ఇంటిని ఫోటోలు తీసుకుని ఎల్ 1 లో ఇందిరమ్మ ఇళ్ళకు నిజమైన అర్హుడుగా గుర్తించారు. దీనితో ఎల్ 1 విచారణ పూర్తయినది. ఎల్ 1 లో చేసిన విచారణను ఎల్ 2 అధికారికి పంపిస్తామని ఎల్ 1 అధికారి దామాల పుల్లయ్య తెలిపారు. ఆ తర్వాత ఎల్ 2 కు పంపించిన విచారణ ఎల్ 3 అధికారికి పంపిస్తారని తెలిపారు. దీనితో బాధితులు భూక్య జాను శశికళ దంపతులు "ప్రజా జ్యోతి"దినపత్రికకు ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాజ్యోతి

వికలాంగుడైన నా బిడ్డను ఆదుకోండి

క్రీడలకు ప్రాధాన్యత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సత్తుపల్లిలో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి

సత్తుపల్లి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) ప్రజా ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రోత్సహిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి పట్టణంలో రూ. 2 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన ప్రతిష్టాత్మక ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ కార్యక్రమాలతో పాటు క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా నూతన స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చి, ఫోర్త్ సిటీ లో అద్భుతమైన స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడలపై ఆసక్తి చూపే యువతీ యువకులను ప్రోత్సహించేందుకు, పతకాలు సాధించిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం, ప్రోత్సాహకాలు అందించి ప్రోత్సహిస్తున్నామన్నారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ విద్య, వైద్యం, క్రీడా రంగాల్లో తెలంగాణను ప్రపంచ స్థాయిలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. సత్తుపల్లి ఇండోర్ స్టేడియం సాధన కోసం పదే పదే కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌ను, వారి సేవలను ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. సత్తుపల్లి నియోజకవర్గం రాబోయే ఎన్నికల్లో

అత్యధిక మెజారిటీతో గెలిచే మొదటి నియోజకవర్గంగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ, సత్తుపల్లి అభివృద్ధికి మంత్రి అందిస్తున్న సహకారం, తోడ్పాటు ఎంతో అమూల్యమని అన్నారు. భవిష్యత్తులోనూ ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి టీ. సునీల్ రెడ్డి, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా, కమీషనర్ నర్సింహా, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యకు ఉపాధి ఉపాధి అవకాశాలు

విదేశాల్లో నర్సింగ్ విద్యకు ఎంతో ప్రాధాన్యత పొంగులేటి

ఆశా ఫౌండేషన్ ద్వారా నర్సింగ్ విద్యార్థినులకు పుస్తకాలు, మెటీరియల్ పంపిణీ

సత్తుపల్లి అక్టోబర్ 30(ప్రజా జ్యోతి) నర్సింగ్ విద్యకు జర్మనీ లాంటి విదేశాల్లో ఎంతో ప్రాముఖ్యత ఉందని,రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల లో ఆశా ఫౌండేషన్ ద్వారా నర్సింగ్ విద్యార్థినులకు పుస్తకాలు, మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జర్మనీ లాంటి విదేశాల్లో నర్సింగ్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్నందున, మన విద్యార్థులకు జర్మన్ లాంగ్వేజ్ నేర్పిస్తే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కంటే ఎక్కువ వేతనాలు పొందవచ్చనే ఉద్దేశంతో ఆ శిక్షణను కూడా కాలేజీల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన నర్సింగ్ కాలేజీని పూర్తిస్థాయిలో నిర్మించి ప్రారంభించడం జరిగిందని, సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన నర్సింగ్ కాలేజీని కూడా సుమారు రూ. 19 కోట్ల వ్యయంతో, అతి త్వరలోనే ప్రారంభించనున్నట్లు మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే నర్సింగ్ కాలేజీకి కావలసిన ఫ్యాకల్టీని కూడా పూర్తిగా సమకూర్చడం జరుగుతుందని అన్నారు.

డాక్టర్ తర్వాత అంతటి ప్రాధాన్యత నర్సింగ్ వృత్తికి ఉంటుందని, రోగులకు మెరుగైన సేవలు అందిస్తూ కాలేజీకి, ప్రాంతానికి, కుటుంబానికి మంచి పేరు తీసుకొని రావాలని విద్యార్థులను కోరారు. ఆశా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, సత్తుపల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ పాషా, కళాశాల ప్రిన్సిపాల్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకుందాం.

సిపిఎస్ ఉద్యోగుల సత్తా చాటుదాం

ఓట్ ఫర్ ఓపిఎస్ మన నినాదం

పిలుపునిచ్చిన సిపిఎస్ ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్

పాలేరు ఆర్.సీ అక్టోబర్30 ప్రజా జ్యోతి వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గానికి చెందిన అర్హత కలిగిన ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకులు విధిగా గ్రాడ్యుయేట్ ఓటర్ గా నమోదు చేయించుకోవాలని టీఎస్ సిపిఎస్ ఈయు ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ పిలుపునిచ్చారు. రాజ్యాంగం మనకు కల్పించిన ఓటు హక్కుతో ఉద్యోగుల ప్రధాన సమస్య అయినటువంటి పాత పెన్షన్ పునరుద్ధరణ అంశాన్ని శాసనమండలిలో బలంగా లేవనెత్తే అభ్యర్థినే ఎన్నుకుందామని టీఎస్ సిపిఎస్ ఈయూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ ఉద్యోగులను కోరారు. గడిచిన 10 సంవత్సరాలుగా పాత పెన్షన్ పునరుద్ధరణ డిమాండ్ చేస్తూ మన టీఎస్ సిపిఎస్ ఈయూ సంఘం ఆధ్వర్యంలో ఒకపక్క ప్రజాస్వామ్య పద్ధతిలో ఉద్యమం చేస్తూనే.. అవకాశం వచ్చిన ప్రతి సందర్భాన్ని వినియోగించుకుంటూ ఓటు ద్వారా సిపిఎస్ ఉద్యోగుల ఆకాంక్షను బలంగా చాటడం జరిగిందన్నారు. వ్యూహాత్మకంగా మనం చేసిన ఉద్యమ ఫలితంగానే నేడు గ్రాట్యుటీ మరియు ఫ్యామిలీ పెన్షన్ సాధించుకోవడంతో పాటు పాత పెన్షన్ పునరుద్ధరణ లక్ష్యానికి చేరువలో ఉన్నామన్నారు. ఓట్ ఫర్ ఓ పి ఎస్ నినాదంతో రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన సిపిఎస్ ఉద్యోగుల సత్తా బలంగా చాటుదామన్నారు.

యాసంగిలో రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలు వేయవద్దు

పాలేరు ఆర్.సీ అక్టోబర్ 30 ప్రజా జ్యోతి యాసంగిలో రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలు వేయవద్దని క్లస్టర్ ఎండి జానీ రైతులకు సూచించారు. శుక్రవారం కూసుమంచి గ్రామపంచాయతీ నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం రైతులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ జానీ మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం దృష్ట్యా భూగర్భ జలమట్టం తగ్గిపోతుందని, అందువలన యాసంగిలో రైతులు వరి, మొక్కజొన్న వంటి పంటలు వేయవద్దని , తక్కువ నీటిని వినియోగించుకునే పెసర ,మినుము, వేరుశనగ, జొన్న వంటి పంటలను స్వల్పకాలిక పంటలను వేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లు నీటి యొక్క లభ్యత యాసంగిలో నీటి కొరత రైతులకు నీళ్లు ఎంతవరకు అందించగలరు మరియు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కృష్ణవేణి, ఉప సర్పంచ్ చెన్ను వెంకటర మణ, పంచాయతీ కార్యదర్శి , ఎలక్ట్రిసిటీ సిబ్బంది మరియు జిపిఓ వసంతరావు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ పాలకవర్గ ఫ్లెక్సీ నీ తొలగించిన గుర్తుతెలియని దుండగులు



బోనకల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గం

దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

మధిర సీఐ, బోనకల్ ఎస్సై ను కోరిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు

బోనకల్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్ నందు బోనకల్ – జగ్గయ్యపేట ఆటో స్టాండ్ ఎదురుగా బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు దసరా, బతుకమ్మ, దీపావళి శుభాకాంక్షలతో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ ని కొంతమంది గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి ఎవరూ లేని సమయంలో తొలగించారు. గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని అవమానించే రీతిలో ఫ్లెక్సీ ని కిందపడేసి వేరే పార్టీ ఫ్లెక్సీ ని అదే స్థానంలో ఏర్పాటు చేశారు. ఈ ఘటనపై బోనకల్ పంచాయితీ పాలకవర్గ సభ్యులు బోనకల్ పోలీస్ స్టేషన్, మధిర సీఐ కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంటనే సీసీ ఫుటేజ్ ద్వారా ఆధారాలు సేకరించి దోషులను గుర్తించి గ్రామపంచాయతీ పాలకవర్గానికి జరిగిన అవమానానికి తగిన న్యాయం చేయాలని బోనకల్ ఎస్సై మాచినేని రవి, మధిర సీఐ దొంగరి మధు లను కోరారు. వారు పెట్టిన ఫ్లెక్సీని తొలగించి అదే స్థానంలో మరల పంచాయతీ పాలకవర్గ ఫ్లెక్సీని ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. అదే స్థానంలో గత రెండు సంవత్సరాలుగా మేము ఫ్లెక్సీలు పెడుతున్నామని వారు తెలిపారు. కానీ గుర్తు తెలియని దుండగులు ఈ ఫ్లెక్సీని తొలగించడం పట్ల బోనకల్ పంచాయతీ పాలకవర్గ సభ్యులు ఆవేదన చెందారు. దోషులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ, వార్డు సభ్యులు మరిది శేషు, అంతోటి శ్రీను, అంతోటి సునీత, షేక్ మీరా సాహెబ్, జరపలా లావణ్య, తాళ్లూరు జ్యోతి, ఉప్పర శ్రీను, షేక్ నాసీన్, నాయకులు గుగులోతు శ్రీను, బానోతు మురళి, అంతటి రవి ప్రసాద్ లు ఉన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బుద్ధి చెప్పాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి పిలుపు

మధిర ప్రజా జ్యోతి గత శాసనసభ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకులు, కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజా వ్యతిరేక విధానాలకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. మధిరలోని శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థను సందర్శించిన సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ పాలనలో కొనసాగిన ప్రజా సమస్యలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కొనసాగుతున్నాయని, పాలకులు మారినా ప్రజల పరిస్థితుల్లో ఆశించిన మార్పు రావడం లేదని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేందుకు, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు పట్టభద్రులు తమ ఓటు హక్కును సమర్థవంతంగా వినియోగించుకోవాలని కోరారు.

నవంబర్ 6వ తేదీలోపు పట్టభద్రుల ఓటరు నమోదు పూర్తి చేసుకోవాలి

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు పొందేందుకు అర్హులైన ప్రతి ఒక్కరూ నవంబర్ 6వ తేదీలోపు తమ ఓటరు నమోదును పూర్తి చేసుకోవాలని శ్రీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శీలం పుల్లారెడ్డి విద్యాసంస్థకు చెందిన ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పట్టభద్రుల ఓటరు నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలని, అర్హులైన ఇతర పట్టభద్రులకు కూడా అవగాహన కల్పించాలని ఆయన కోరారు.

రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే ప్రచారంపై మేధావులు అప్రమత్తంగా ఉండాలి

ఇటీవల కాలంలో రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసే విధంగా జరుగుతున్న ప్రచారంపై శ్రీధర్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గోబెల్స్ ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియపై కాంగ్రెస్, దాని అనుబంధ పార్టీలుగా వ్యవహరిస్తున్న శక్తులు చేస్తున్న విషప్రచారాన్ని ప్రజలు వాస్తవాల ఆధారంగా పరిశీలించాలని సూచించారు. విదేశీ శక్తుల తోడ్పాటుతో మూకస్వామ్య ధోరణులను ప్రోత్సహిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో మేధావులు, విద్యావంతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగ సంస్థలపై ప్రజలకు నమ్మకం దెబ్బతినకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు సీనియర్ నాయకులు చిలువేరు సాంబశివరావు ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పాపట్ల రమేష్ చక్రవర్తుల వరదరాజన్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి దుగ్గిదేవర మణికంఠ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గద్దం భవానీ నాగేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

వరి సాగుకు స్వస్తి.. ప్రత్యామ్నాయ పంటలే మేలు!

-మొదటిపేజీ తరువాయి

గ్రామ సర్పంచ్ అన్నపర్తి రవి అధ్యక్షతన రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ అధికారి సమీరా మాట్లాడుతూ.. గత వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలమట్టాలు తగ్గాయని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షాలు అనుకూలంగా కురిసే అవకాశాలు తక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. రబీ సీజన్‌లో వరికి బదులుగా చిరుధాన్యాలు, ఇతర ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని కోరారు. గ్రామ రైతు, కాంగ్రెస్ నాయకుడు పోట్ల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ.. నీటి లభ్యత, విద్యుత్ సరఫరా పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకొని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలన్నారు. నీరు, విద్యుత్ కొరత కారణంగా వరి సాగు చేపట్టి చివరి దశలో ఇబ్బందులు పడటం కంటే తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవడం ప్రయోజనకరమని పేర్కొన్నారు. నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని గ్రామ ప్రజలకు సూచించారు.ల రానున్న రోజుల్లో కరువు పరిస్థితులు ఏర్పడితే ప్రజలకు ఉపాధి కల్పించేందుకు ఉపాధి హామీ పథకం కింద పనిదినాలు పెంచడంతో పాటు రోజుకు రూ.308 వేతనం అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయని తెలిపారు. కరువు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రభుత్వ సూచనలు పాటిస్తూ అందరూ సహకరించాలని కోరారు. గ్రామ పంచాయతీ అధికారి రెంటాల భిక్షం మాట్లాడుతూ.. పశువులకు పశుగ్రాస కొరత ఏర్పడకుండా ప్రభుత్వం పశుగ్రాస విత్తనాల కిట్లను అందించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. రానున్న కాలంలో ఎదురయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నపర్తి రవి, ఉపసర్పంచ్ భద్రకాళి, గ్రామ కార్యదర్శి అబ్దుల్ రహీం, వ్యవసాయ సహాయ అధికారి సమీరా, విద్యుత్ శాఖ సిబ్బంది యాదగిరి, ఎస్సారెస్పీ సిబ్బంది కృష్ణ, వార్డు సభ్యుడు ఎలక వీరస్వామి, రైతులు పోట్ల కిరణ్‌కుమార్, తురక వేణు, పోట్ల నాగేశ్వరరావు, ఉన్నం శ్రీనివాస్, ఉన్న వెంకయ్య, ప్రభాకర్, తురక రాజేష్, పుల్లూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు తమ ఓటు నమోదు చేసుకోవాలి.

ఎర్రుపాలెం తాసిల్దార్ సునీత ఎలిజిబెత్

ఏర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలోని పట్టబద్రులు ఎమ్మెల్సీ ఓటు హక్కు నవంబర్ 6 తారీకు లోపు ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని స్థానిక తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ శుక్రవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులు తమ ఓటును వెంటనే ఆన్లైన్ చేసుకొని ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలిపారు గతంలో ఎమ్మెల్సీ ఓటర్లుగా మండలంలో 19 05 ఓ ట్లు ఉన్నాయని ప్రస్తుతం ఇప్పటివరకు 1774 మంది ఆన్లైన్లో ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారని తెలిపారు మిగిలిన వారు కూడా వెంటనే తమ ఓటు నమోదు ప్రక్రియను వేగవంతం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి ఆర్ఐ లు రవికుమార్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలి

జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ధనసరి పుల్లయ్య

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలో రాజుపాలెం గ్రామంలో యాసంగిలో ఎల్ నినో వాతావరణ ప్రభావం దృష్ట్యా రైతులు వరి మరియు మొక్కజొన్న వంటి అధిక నీటి వినియోగం ఉన్నటువంటి పంటలకు బదులుగా ఆరుతడి పంటలు(పెసర, మినుము, వేరుశనగ మరియు నువ్వులు), చిరుధాన్యాలు మరియు కూరగాయలు సాగు చేయాలని ఖమ్మం జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య శుక్రవారం తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం దృష్ట్యా భూగర్భ జల మట్టాలు తగ్గే అవకాశం వున్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకోవాలి.

విత్తనోత్పత్తి మొక్కజొన్న సాగు చేసే రైతులు ముందుగా వ్యవసాయ శాఖ వారికి సమాచారం ఇవ్వాలి, విత్తనాలు కొనుగోలు చేసిన సదరు రైతులు కంపెనీ దగ్గర నుంచి అగ్రిమెంట్ తీసుకోవాలి.

మొక్కజొన్న విత్తనోత్పత్తి కొరకు సాగు చేసే రైతులు గ్రామంలో విత్తనాలు విక్రయించే దళారులను నమ్మి మోసపోవద్దు, అటువంటి దళారులు గ్రామంలో విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ వారికి సమాచారం ఇవ్వాలి అని

మండల పరిధిలో గల ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి ఎరువుల

గ్రౌండ్ స్టాక్ ను, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ ను పరిశీలించి ఎరువుల డీలర్లు ప్రతిరోజు ఎరువుల స్టాక్ వివరాలను స్టాక్ బోర్డు నందు ప్రదర్శించాలి, అలాగే రైతులు ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్(ఎఫ్ఎఫ్ఎస్) యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకున్న రైతులకు సకాలంలో ఎరువులు అందించాలి అని వివరించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి కూరెళ్ళ వంశీకృష్ణ సాయి మరియు రైతులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై మంత్రి పొంగులేటి సమీక్ష సమావేశం

సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి) నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. పట్టణంలోని ద్వారకాపురి కాలనీ 07లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యలు, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే అంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలోని అంశాలను సమావేశంలో వివరించారు.ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర ఐఏఎస్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. శ్రీనివాసరెడ్డి, కల్లూరు ఆర్డీవో అజయ్ యాదవ్, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ భొంతు సుమలత వేణు, మున్సిపల్ కమిషనర్ నరసింహ, తాసిల్దార్ సత్యనారాయణ, విద్యుత్ శాఖల అధికారులు, రాములు ప్రసాద్ బాబు,సుజాత శరత్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నకేశవరావు,మాజీ ఏఎంసి దోమ ఆనంద్ బాబు, వల్లమారి రామ్మోహన్ రెడ్డి, కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మేజర్ పంచాయతీ సర్పంచ్ భర్త నరసింహారావు మృతి

నేలకొండపల్లి, అక్టోబర్ 30 ప్రజా జ్యోతి : స్థానిక మేజర్ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి భర్త శీలం నరసింహారావు (66) అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. మృతుడు కు ఇరువురు కుమారులు, ఇరువురు కుమార్తెలు ఉన్నారు. ఆయన మృతదేహం ను పలువురు సంధర్శించి నివాళులు అర్పించారు: కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడు టీడీపీ ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా ఉన్నారు. ప్రస్తుతం గ్రానైట్ మార్కర్ గా పని చేస్తున్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతదేహం ను సందర్శించిన వారిలో ' వివిధ పార్టీల నాయకులు జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, . భోయిన వేణు, మామిడి వెంకన్న, సూరయ్య, కొమ్మూరి నరేష్, అంజిరెడ్డి, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు..

కేజీబీవీ పాఠశాలకు నాబార్డ్ నిధులు మంజూరు

నిర్మాణ స్థల పరిశీలన చేసిన జిల్లా డీఈవో

బోనకల్, అక్టోబర్ 30 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలకు నాబార్డ్ నిధులు మంజూరు కావడంతో నిర్మాణ స్థల పరిశీలన కొరకు జిల్లా విద్యాశాఖ అధికారి డి వాసంతి, ఈ డబ్ల్యు ఐ సి డి ఈ నాగేశ్వర చారి శు క్రవారం బోనకల్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో సందర్శించారు. ఈ సందర్భంగా డైనింగ్ హాలు నిర్మాణం కొరకు స్థల పరిశీలన, మిగతా పనుల నిర్మాణ నిమిత్తం సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాఠశాల మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనుల కోసం నాబార్డు నిధులు మంజూరు చేయబడ్డాయని అన్నారు. ఈ నిధుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, విద్యార్థులకు అనుకూలమైన వసతి కల్పించాలని అన్నారు. వారి వెంట మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి ఇస్లావత్ సక్కుబాయి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ రామకృష్ణ, ఏఈ నాగేశ్వరరావు ఉన్నారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో ఖమ్మం పాదయాత్రకు విస్తృత జనసమీకరణ

తల్లాడ, కల్లూరు మండలాల్లో పర్యటించిన జిల్లా ఇన్‌చార్జి గట్ల రాజన్న, జిల్లా అధ్యక్షుడు దామళ్ల సత్యనారాయణ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో వచ్చే నెలలో ఖమ్మం జిల్లాలో నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయడంతో పాటు పార్టీ నిర్మాణాన్ని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా నాయకత్వం కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి గట్ల రాజన్న, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దామళ్ల సత్యనారాయణ తల్లాడ,కల్లూరు తదితర మండలాల్లో పర్యటించి వివిధ సామాజిక వర్గాల నాయకులు, ప్రజలను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి మండలంలో పార్టీ కమిటీల ఏర్పాటు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, కొత్త నాయకులు, కార్యకర్తలను పార్టీలో భాగస్వాములను చేయడంపై చర్చించారు. వచ్చే నెలలో నిర్వహించనున్న పాదయాత్రకు పెద్దఎత్తున జనసమీకరణ చేపట్టి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పార్టీ వ్యవస్థాపక నాయకుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా ఉధృతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.పార్టీ నిర్మాణం, మండల కమిటీల ఏర్పాటు, పాదయాత్ర విజయవంతం, ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని గట్ల రాజన్న,దామళ్ల సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పేరమలపల్లి నాగార్జున,సోషల్ మీడియా ఇంచార్జి ముక్కంటి సాయిచరణ్ పటేల్ వేము అశోక్ రాయల సుధీర్ రాకేశ్ వినేత్ తదితరులు

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సేవలు

ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ కదారి రంజిత్ కుమార్

కల్లూరు, అక్టోబర్ 30 : ప్రజా జ్యోతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కల్లూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో పలు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వైద్యుడు డాక్టర్ ఎం.డి. కదారి రంజిత్ కుమార్ తెలిపారు. సాధారణ వ్యాధుల నుంచి అత్యవసర పరిస్థితుల వరకు రోగులకు అవసరమైన వైద్య పరీక్షలు చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో లభిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పలు వ్యాధులకు వైద్య సేవలు

సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైరల్ జ్వరాలు మధుమేహం అధిక రక్తపోటు థైరాయిడ్ సమస్యలు విష ప్రయోగం ఉబ్బసం రక్తహీనత తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ నియంత్రణ సేవలో పాటు కుక్క కాటు పాము కాటు కోతి కాటు బాధితులకు కూడా అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సాధారణ వైద్య సేవలు చెవి ముక్కు గొంతు సంబంధిత వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అత్యవసర పరిస్థితుల్లో 24 గంటల పాటు వైద్య సేవలు అందించేలా సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.

టీ-హబ్ ద్వారా 57 రకాల రక్త పరీక్షలు

ప్రభుత్వ వైద్య సేవలో భాగంగా టీ-హబ్ ద్వారా 57 రకాల రక్త పరీక్షలు నిర్వహించే సదుపాయం ఉందని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ సదుపాయం అందుబాటులో ఉండడంతో ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు.

వసతులు మెరుగుదలపై దృష్టి సారించాలి

ప్రజలకు ఉపయోగకరమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ ఆసుపత్రిలో మరి కొన్ని మౌలిక వసతుల అవసరం ఉందని ముఖ్యంగా ఎక్సరే, శీతలీకరణ పెట్టతోపాటు, స్కానింగ్ మిషన్ రోగుల అవసరాలకు అనుగుణంగా అదనపు వైద్య పరికరాలు వైద్యం నిపుణుల సేవలు ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగకరమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

భారంగా ఇళ్ల నిర్మాణం

హైదరాబాద్ : దేశీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రస్తుతం ధరల మంట తీవ్రంగా వేధిస్తోంది. నిర్మాణ రంగానికి అత్యంత కీలకమైన సిమెంట్, ఇనుము , ఇటుకలు, కంకర , ఇతర ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరగడం కొత్త ప్రాజెక్టుల నిర్మాణ వ్యయాన్ని ఆకాశానికి ఎత్తేసింది. దీనికి తోడు రవాణా ఖర్చులు, నిపుణులైన కార్మికుల వేతనాలు పెరగడంతో ప్రాజెక్ట్ వ్యయాలు అంచనాలను మించిపోతున్నాయని రియల్ ఎస్టేట్ డెవలపర్లు , బిల్డర్ల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. కొంతకాలంగా అంతర్జాతీయ పరిణామాలు, ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో స్టీల్ మరియు సిమెంట్ ధరల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయి. ప్రాజెక్ట్ ప్రారంభంలో అనుకున్న అంచనా వ్యయానికి , ప్రాజెక్ట్ పూర్తయ్యే సమయానికి అవుతున్న వాస్తవ వ్యయానికి మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని డెవలపర్లు వాపోతున్నారు. లాభాల మార్జిన్లు దారుణంగా పడిపోవడమే కాకుండా, ఇప్పటికే ప్రారంభించిన ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడం బిల్డర్లకు పెద్ద సవాలుగా మారింది. పెరిగిన నిర్మాణ వ్యయాల భారాన్ని మోయలేక డెవలపర్లు అనివార్యంగా ఆ అదనపు భారాన్ని చదరపు అడుగు రేట్ల రూపంలో గృహ కొనుగోలుదారులపైనే వేయాల్సి వస్తోంది. దీనివల్ల హైదరాబాద్ వంటి మహానగరాల్లో సొంతింటి కల నెరవేర్చుకోవాలనుకునే సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఇళ్ల ధరలు మరింత దూరమవుతున్నాయి. ఇప్పటికే రూ. 50 లక్షల లోపు లభించే అందుబాటు ధరల ఇళ్ల ప్రాజెక్టులు తగ్గిపోయి, సగటు ప్లాట్ , ఫ్లాట్ ధర రూ. 1 కోటికి పైగా

క్రీడలతోనే మానసిక ఉల్లాసం మంత్రి పొంగులేటి

సత్తుపల్లి అక్టోబర్30(ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ మాజీ చైర్మన్, డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు,యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాష్ట్ర స్థాయి 73 మహిళ కబడ్డీ పోటీలు శుక్రవారం తో ముగిసినాయి. ముగింపు సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి సతీమణి మాధురి హాజరై, ఫైనల్ కు చేరుకున్న నల్గొండ, సంగారెడ్డి టీమ్ లకు టాస్ వేసి ఆటలు ప్రారంభించిన అనంతరం, ఆమె కాసేపు పిల్లలతో సందడి చేశారు. ఫైనల్ మ్యాచ్ ను, సత్తుపల్లి, అశ్వరావుపేట,పినపాక, ఇల్లందు, ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య కబడ్డీ పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ రాష్ట్ర 73వ మహిళ కబడ్డీ పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని, దీని ద్వారా మహిళల ఉండే కళ, నైపుణ్యాలను వెలుగు తీయవచ్చు అని, రాష్ట్ర వ్యాప్త పోటీలు సత్తుపల్లి ఖ్యాతిని అభివృద్ధి చేశాయని, ఈ విధంగా ఏర్పాటు చేయడం పట్ల మువ్వా విజయ్ బాబు ను అభినందించారు.

క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా,అన్ని దగ్గరుండి చూసుకోవడం పట్ల, ఆనందం వ్యక్తం చేశారు. గెలుపొందిన టీమ్ లకు షీల్డ్, సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. క్రీడల పట్ల మహిళలు ఇంకా ముందు ముందు ఎదగాలని, దేశస్థాయి కి ఎదిగి దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా కమల్, మండల పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, సర్పంచ్లు, కౌన్సిలర్లు ,కాంగ్రెస్ నాయకులు ,మువ్వా యూత్ సభ్యులు, క్రీడాకారులు ఉన్నారు.

అమ్మాయి మనసు

అమ్మాయి మనసు అనేది ఒక సున్నితమైన వీణ, దాన్ని ప్రేమతో తడితేనే జీవితాంతం మధురమైన రాగాలు వినిపిస్తాయి.?పైకి కనిపించే ఆమె చిరునవ్వు వెనుక,ఎవరికీ తెలియని ఎన్నో వేదనల సముద్రాలు నిశ్శబ్దంగా అలజడి రేపుతూనే ఉంటాయి.?అందరూ ఆమె అందాన్ని చూడగలరు కానీ, ఆ అందం వెనుక ఉన్న అలసటను, కన్నీటి బిందువులను గుర్తించేవాడే అసలైన మగాడు.?మాటల్లో చెప్పని కోపాలు,మౌనంలో దాచుకున్న ఆవేదనలు ఆమె హృదయంలో ఒక నిత్య ప్రళయంలా రగులుతూనే ఉంటాయి.?ఒక అమ్మాయి ప్రేమను సంపాదించడం అంత సులువు కాదు, ఆమె నమ్మకాన్ని గెలవడానికి ఒక జీవితకాలం తపస్సు సరిపోదు.?ఆమె నిన్ను కోప్పడుతుందంటే అక్కడ ద్వేషం లేదు, నిన్ను కోల్పోతానేమోననే భయం,నిలువెత్తు ఆందోళన మాత్రమే ఉంటుంది.?నువ్వు మాట్లాడే ప్రతి చిన్న మాటా ఆమె గుండెల్లో గునపాల్లా దిగబడవచ్చు, లేదా అమృతంలా మనసును సేదదీర్చవచ్చు.?ప్రపంచం ముందు సింహంలా గర్జించే అమ్మాయి కూడా, తను ప్రేమించే వాడి భుజంపై వాలి బోరున ఏడవాలని తపించిపోతుంది.?ఆమె కన్నీళ్లు బలహీనతకు నిదర్శనం కాదు,ఎన్నో గాయాలను మోస్తూ కూడా నటిస్తున్న ఆమె ధైర్యానికి అవి మౌన సాక్ష్యాలు.?బాధ్యతల బరువెక్కిన ఆమె భుజాలపై ఒక చేయి వేసి నేనున్నాను అని ధైర్యం చెప్తే,ఆమె తన సర్వస్వాన్ని నీకే ధారపోస్తుంది.అమ్మాయి మనసును గాయపరచడం సులువే, కానీ ఆ గాయం తాలూకు మచ్చ ఆమె గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతుంది.ఆమె మౌనాన్ని చేతగానితనంగా భావించకు, ఆ నిశ్శబ్దం వెనుక బద్దలయ్యే అగ్నిపర్వతం ఉందనే నిజాన్ని మరువకు.నీకోసం తన ఇష్టాలను,ఆశలను బలిపీఠం ఎక్కించే త్యాగమూర్తి రూపమే ఒక అమ్మాయి మనసులోని నిజమైన స్వచ్ఛత.నువ్వు ఒకసారి మోసం చేస్తే,ఆమె కేవలం నిన్ను మాత్రమే కాదు, తనపై తనకు ఉన్న నమ్మకాన్ని కూడా పూర్తిగా కోల్పోతుంది.ప్రేమలో అంకితభావం అంటే ఏమిటో తెలియాలంటే, ఒక అమ్మాయి తను నమ్మిన వాడి కోసం పడే తపనను చూడాలి.తన కన్నీటిని ఎవరికీ చూపించకుండా,దిండును నలుపుకుంటూ రాత్రంతా ఏడ్చే ఆ ఒంటరితనం ఎవరికీ శత్రువుకూ రాకూడదు.?ఆమె నీతో గడిపిన ప్రతి క్షణాన్ని జ్ఞాపకాల దండగా గుండెల్లో దాచుకుంటుంది, అంత సులువుగా ఎవరినీ మరువలేదు.?రూపం చూసి మురిసిపోయే ఈ లోకంలో,ఆమె స్వచ్ఛమైన మనసును చూసి ప్రేమించేవాడే నిజమైన ప్రేమికుడు అవుతాడు.?అమ్మాయి కోరికలు చాలా చిన్నవి, కావలసిందల్లా కాస్త గౌరవం, కాసిన్ని నిజాయితీతో కూడిన మాటలు మాత్రమే.నువ్వు ఆమెను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించిన క్షణమే,ఆమె నీకోసం తన ప్రపంచాన్ని పూర్తిగా మార్చేస్తుంది.?సమాజం కట్టే కట్టుబాట్ల గోడలను బద్దలు కొట్టి,నీవెంట నడవడానికి సిద్ధపడే ఆమె తెగింపు సామాన్యం కాదు.?ఆమె చూపించే అనురాగం ఒక చల్లటి నీడలా ఉంటే,ఆమె పడే ఆవేదన కార్చిచ్చులా సర్వనాశనం చేస్తుంది.అనుమానపు నీడలతో ఆమె మనసును ఎప్పుడూ చంపకు,ఎందుకంటే నమ్మకం కోల్పోయిన మనసు మళ్లీ చిగురించదు. ఒక అమ్మాయి నవ్వు వెనుక ఉన్న నిజమైన బాధను పసిగట్టగల అంతరంగం ఉన్నవాడే సంపూర్ణ మానవుడు.రంగుల లోకంలో బతికే ఈ కాలంలోనూ,స్వచ్ఛమైన ప్రేమను పంచే అరుదైన జీవి అమ్మాయి మనసు మాత్రమే. నువ్వు నిర్లక్ష్యం చేస్తే కుమిలిపోతుంది,అదే ఆప్యాయత చూపిస్తే ఆకాశమే హద్దుగా మురిసిపోతుంది. ఆమె జీవితానికి నువ్వు వెలుతురు కావాలి. తప్ప,ఎప్పటికీ ఆమె కన్నీటికి కారణం కాకూడదు.?ఒక అమ్మాయి నిన్ను మనసారా నమ్మిందంటే, ఆమె తన ప్రాణాలను కూడా నీ చేతుల్లో పెట్టేసినట్టే లెక్క.?ఆమె సహనాన్ని చేతకానితనంగా అస్సలు అంచనా వేయకు, తిరగబడిన రోజు ఆమె శక్తిని తట్టుకోవడం ఎవరివల్లా కాదు.?ప్రతి అమ్మాయి హృదయం లో ఒక చిన్న లోకం ఉంటుంది, దానిని అర్థం చేసుకోవడానికి ప్రేమ ఒక్కటే దారి. ఆమె వేసే ప్రతి ప్రశ్నకు వెనుక నీపై ఉన్న విపరీతమైన ప్రేమ,అభద్రతాభావం దాగి ఉంటాయని గ్రహించు. నీ విజయాల్లో వెనుక ఉండి నడిపించే అదృశ్య శక్తి,ఓటమిలో భుజం తట్టి లేపే నిజమైన ధైర్యం అమ్మాయే. అనుబంధాలకు అత్యంత విలువనిచ్చే ఆ పవిత్ర మనసును ఎప్పుడూ కించపరచకు, అది క్షమించరాని నేరం.?ఆమె కోపాలు తాత్కాలికమైనవి, కానీ ఆమె చూపించే ప్రేమ మాత్రం జీవితాంతం నిలిచిపోయే శాశ్వతమైనది.?కష్టాల్లో ఉన్నప్పుడు పక్కన ఉండి ధైర్యం చెప్పే అమ్మాయి ప్రేమ ఎలాంటి త్యాగానికైనా వెనుకాడదు.?ఆమె కళ్లలో నీడలా మారిపోవాలని కోరుకునే ఆ మనసును అర్థం చేసుకోవడం ఒక అందమైన భావోద్వేగ ప్రయాణం.?అక్షరాలకు అందని ఆ భావాల ఊయల,పదాలకు దొరకని ఆవేదనల నిలయమే అమ్మాయి అంతరంగం.?ఆమె నీకు ఇస్తున్న స్వేచ్ఛను దుర్వినియోగం చేయకు, ఆ స్వేచ్ఛ వెనుక ఆమె పడే మౌన వేదనను గమనించు.జీవితం చాలా చిన్నది, అర్థం లేని అహంకారాలతో ఒక అమ్మాయి పవిత్రమైన మనసును నూరేళ్లు క్షోభ పెట్టకు.?ఆమె కళ్లలోని ఆశలను చిదిమేసే హక్కు ఈ ప్రపంచంలో ఏ ఒక్కరికీ లేదు,ఎందుకంటే తనే సృష్టికి మూలం.ప్రేమంటే కేవలం ఆకర్షణ

కాదు,ఒకరి మనసును మరొకరు పూర్తిగా మోయగలగడమే అసలైన అనుబంధం.?ఆమె నిన్ను ప్రాణంగా ప్రేమిస్తోందంటే, నీ జీవితాన్ని వెలిగించడానికి తన సర్వస్వాన్ని కరిగించుకుంటోంది అని అర్థం.?మనిషి కట్టుకునేలా, గుండెల్ని పిండేసేలా ఉండే ఈ సత్యాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఆలోచించాలి.అమ్మాయి మనసును గౌరవించడం అంటే,సృష్టిలోని దైవత్వాన్ని,పవిత్రతను గౌరవించడంతో సమానం.ఈ ప్రపంచంలో ఎవరినైనా మోసం చేయవచ్చు కానీ, ఒక అమ్మాయి స్వచ్ఛమైన ప్రేమను, ఆమె పవిత్ర మనసును మాత్రం ఎప్పటికీ మోసం చేయలేవు.

ప్రజా జ్యోతి పత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో
అంతోటి శ్రీనివాస్

మచిలీపట్నంలో వర్ష బీభత్సం.. రెండు రోజులైనా తగ్గని నీరు

జలమయమైన రహదారులు.. ప్రజలకు తప్పని ఇక్కట్లు

మచిలీపట్నం అర్నబ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు మచిలీపట్నం నగరం జలమయమైంది. ఎటు చూసినా రోడ్లపై వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం కురిసి రెండు రోజులు గడుస్తున్నప్పటికీ రహదారులపై నీరు ఏమాత్రం తగ్గకపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.నగరంలోని పలు ప్రాంతాల్లో రహదారులు వర్షపు నీటితో నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. రోడ్లపై నిలిచిపోయిన నీరు డ్రైనేజీలను తలపిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు.వర్షపు నీరు సకాలంలో బయటకు వెళ్లకపోవడంతో నగరంలో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి నిల్వలను తొలగించి, రహదారులపై సాధారణ పరిస్థితులు నెలకొనేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు ఒకవైపు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుండగా, మరోవైపు రెండు రోజులైనా రోడ్లపై నీరు తగ్గకపోవడం నగర ప్రజలకు మరింత భారంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి వర్షపు నీటిని తొలగించే చర్యలను వేగవంతం చేయాల్సిన

కూరలో బల్లి

హైదరాబాద్ జేఎన్‌టీయూ మంజీర హాస్టల్‌లో విద్యార్థులకు వడ్డించిన భోజనంలో బల్లి కనిపించడం కలకలం రేపింది. గురువారం రాత్రి డిన్నర్ చేసేందుకు వెళ్లిన విద్యార్థులకు వడ్డించిన కూరలో బల్లి కనిపించడంతో వారు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే కూరలో ఉన్న బల్లిని సెల్‌ఫోన్లలో వీడియోలు తీసి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆహారంలో బల్లి రావడంపై విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్‌లో భోజన నాణ్యతను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడవద్దని డిమాండ్ చేశారు. హాస్టల్‌లో పరిశుభ్రత పాటించడంతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

అతిగా ఫోన్ మాట్లాడుతోందని బిడ్డను గొంతుపిసికి చంపిన తల్లి

షాద్‌నగర్ బిడ్డ అతిగా ఫోన్ మాట్లాడుతోందని, తాను చెప్పిన మాట వినడం లేదని ఓ తల్లి ఆమెను దారుణంగా గొంతుపిసికి చంపేసింది. ఈ ఘటన షాద్‌నగర్ ఏరియాలోగల కొత్తూరు మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. షాద్‌నగర్ డీసీపీ శిరీష వెల్లడించిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటీలోని హనుమాన్ కాలనీలో నివాసం ఉండే ఆటోడ్రైవర్ ముయ్యడి రాజు, విజయలక్ష్మి దంపతులకు ముగ్గురు కుమార్తెలు.